విజయం సంతోషానిచ్చింది : బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించడం సంతోషాన్ని ఇచ్చిందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ అన్నారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ విజయాలతో రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో విజయదుందుభి మోగిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అభ్యర్థి విజయానికి దోహదమయ్యాయని అన్నారు. జూబ్లీహిల్స్‌లో గెలుపునకు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికే 'ఏజెంట్స్ సంఘ్'

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఏజెంట్స్ హక్కులు, విధులతో పాటు వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భారతీయ జీవిత బీమా ఏజెంట్స్ సంఘ్ పనిచేస్తుందని సంఘ్ ప్రతినిధులు తెలిపారు. కూకట్‌పల్లిలో బీఎంఎస్ సీబీ-20 నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏజెంట్స్ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పత్తి రఘుపతి, ప్రధానకార్యదర్శిగా ఆరేటి శివకుమార్, కోశాధికారిగా కంద బాలయ్య, సహ కోశాధికారిగా కె.సుభాష్ గౌడ్ ఎన్నికయ్యారు.

సాయం చేస్తున్నట్లు నటన

● నగదు బ్యాగ్ చోరీ కేసును ఛేదించిన పోలీసులు

హైదర్‌నగర్, నవంబరు14(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తికి సాయం చేస్తున్నట్లు నటించి నగదు ఉన్న బ్యాగ్ దొంగలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఒకరిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరొకడు పరారీలో ఉన్నాడు. శుక్రవారం కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్ రెడ్డి వివరాలు వెల్లడించారు. కూకట్‌పల్లి అడ్డగుట్టకు చెందిన ఉత్తమ్‌కుమార్ వర్మ ఈనెల 7వ తేదీ రాత్రి అమీర్‌పేటలో ఉన్న స్నేహితుడి వద్ద రూ.10లక్షలు నగదు తీసుకున్నాడు. అక్కడే ఉన్న ఒక బార్‌లో ఇద్దరు కలిసి మద్యం తాగారు. అనంతరం ఉత్తమ్ తన ఇంటికి తిరిగొస్తుండగా, మూసాపేట వద్ద కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. వెనుకాలే వస్తున్న ముదావత్ శంకర్, అభినయ్‌లు.. సనత్‌నగర్‌లోని ఓ గ్యారేజ్‌కు దెబ్బతిన్న కారును తీసుకొని వెళ్లారు. ఉత్తమ్ తన బ్యాగ్‌లో ఉన్న డబ్బును తీసి మద్యం తెప్పించగా అందరూ కలిసి తాగారు. భారీ నగదును గమనించిన వారు తన ఇంటి వద్ద విడిచిపెడతామని వర్మను ఆటోలో ఎక్కించారు. మత్తులో ఉన్న అతడి దృష్టి మరల్చి రూ.10లక్షలను దొంగిలించారు. ఇంటికి చేరుకున్నాక బ్యాగ్ చోరీకి గురైందని గమనించి శంకర్‌కు ఫోన్ చేశాడు. అతడి ఫోన్ స్విచ్ ఆఫ్ రావటంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శుక్రవారం శంకర్‌ను వారు అరెస్టు చేసి, రూ.5.32 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడు అభినయ్ ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

దీర్ఘకాలిక వ్యాధులకు డబుల్ డోస్!

● హోమియో, యోగా.. చక్కటి పరిష్కారం
● అన్ని రకాల రోగాలకు మెరుగైన వైద్యం
● నాలుగు నెలల చికిత్సతో తీవ్రమైన పులిపిర్లు మాయం ఓ నిదర్శనం
● ఓల్డ్ బోయినపల్లి ప్రభుత్వ హోమియో ఆస్పత్రి సేవలు భేష్


హోమియో ఆస్పత్రిలో యోగా నేర్పిస్తున్న శిక్షకురాలు శైలజ

కూకట్‌పల్లి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఓల్డ్ బోయినపల్లిలో ఉన్న ప్రభుత్వ హోమియో ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయి. ఇక్కడ యోగా ఆసనాలు కూడా నేర్పిస్తున్నారు. తద్వారా కొన్ని దీర్ఘకాలిక వ్యాధులకు చక్కటి పరిష్కారం లభిస్తుంది. అలోపతిలో నయం కాని ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులకు హోమియోలో మందులున్నాయని వైద్యురాలు పార్వతి చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం.. 2024 నవంబరు 1న యోగా సేవలను ఈ ఆస్పత్రిలో ప్రారంభించినది.. ఏడాది గడుస్తున్న సందర్భంగా కథనం.. ఓల్డ్ బోయినపల్లి.. వార్డు కార్యాలయం పక్కనున్న ప్రభుత్వ హోమియో ఆస్పత్రి 20 ఏళ్ల నుంచి వైద్య సేవలు అందుస్తుంది. రోజూ 40 నుంచి 50 మంది వరకు అవుట్ పేషెంట్‌లు వస్తుంటారు. ముఖ్యంగా శ్వాసకోశ, అస్తమా, చర్మవ్యాధులు.. వంటి వాటికి ఇక్కడ ఉత్తమ వైద్యసేవలు అందిస్తున్నారు. చిన్నపిల్లల్లో దగ్గు, జ్వరం, జలుబు .. పెద్దలు, మహిళల్లో మోకాళ్ల నొప్పులు, పీసీఓడీ, రుమటాయిడ్, ఆర్థరైటిస్, బ్రోన్కైటీస్, ఆస్తమా, పైల్స్, పిస్టులా, వెన్ను నొప్పి, సయాటికా, పక్షవాతం, సర్వైకల్ స్పాండటీస్, ఉబకాయంతో బాధపడుతున్న వారికి మందులు అందుబాటులో ఉన్నాయి. ఉచిత వైద్యపరీక్షలు చేస్తున్నారు. ఓల్డ్ బోయినపల్లికి చెందిన ఒక వ్యక్తి.. పులిపిర్లతో బాధపడుతుండగా.. నాలుగు నెలలపాటు ఈ ఆస్పత్రిలో చికిత్స ద్వారా పూర్తిగా తగ్గిపోయాయి. అయితే చాలా మందికి ఈ ప్రాంతంలో ఈ ఆస్పత్రి నిర్వహిస్తున్నట్లు కనీస అవగాహన కల్పించలేదు. దీంతో సేవలను సద్వినియోగం చేసుకోవడం లేదని తెలుస్తోంది. ఇప్పటికైనా వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తే మరింత మంది సేవలను వినియోగించుకునే అవకాశం లేకపోలేదు.

అవసరమైన వారికి యోగా



ప్రభుత్వ హోమియో ఆస్పత్రిలో యోగా ట్రైనర్ శైలజ అందుబాటులో ఉన్నారు. వైద్య పరీక్షల అనంతరం అవసమైన వారికి యోగాసనాలతో ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులను సైతం నయం చేస్తున్నాం. యోగాసనాలు, సూర్యనమస్కారాలు.. ప్రాణాయామంతో పాలు రకాల యోగాసనాలను నేర్పిస్తారు.

- ఓల్డ్ బోయినపల్లి హోమియోపతి డాక్టర్ పార్వతి

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : టీజీఎస్‌పీడీసీఎల్ బాలాజీనగర్ సెక్షన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కోసం శనివారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ భీమాలింగప్ప తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండబోదని తెలిపారు.

ఘనంగా బాలల దినోత్సవం


కేపీహెచ్‌బీకాలనీ: చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో..

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఉద్భవ చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో శుక్రవారం చిల్డ్రన్స్ డే నిర్వహించారు. కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్లు కొల్లి శిరీష, రాజ్యలక్ష్మీ, అఖిల పాల్గొన్నారు.

హైదర్‌నగర్: ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండ ఎన్టీఆర్‌నగర్.. హోప్ ఆఫ్ హంగర్‌సేవా సంస్థ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరయ్యారు.

కూకట్‌పల్లి : మూసాపేటలోని పంచశీల పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్, అర్జున అవార్డు గ్రహీత పారుపల్లి కశ్యప్‌లు హాజరయ్యారు. దేవార్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులకు బ్యాగ్‌లు, బొమ్మలు ఇచ్చారు.. సింగిల్ పేరెంట్స్ పిల్లలకు ఆర్థికసాయం అందజేశారు.

● విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్‌హెచ్‌వో నర్సింహారాజు తెలిపారు. శుక్రవారం బాలానగర్ సాయివిద్యానికేతన్‌లో బాలల దినోత్సవం నిర్వహించారు. ఎస్‌హెచ్‌వో విచ్చేసి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

'జూబ్లీహిల్స్' గెలుపు సంబురాలు

హైదర్‌నగర్,నవంబరు14(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ విజయం సాధించడంతో ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్, వివేకానందనగర్ డివిజన్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేశారు. ఆల్విన్‌కాలనీ గుడ్‌విల్ హోటల్ చౌరస్తాలో రామకృష్ణాగౌడ్, వివేకానందనగర్‌లో నాయినేని చంద్రకాంత్‌రావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి గణనీయంగా జరుగుతోందన్నారు.

అల్లాపూర్ : జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో పార్టీ విజయం సాధించినందుకు కాంగ్రెస్ అల్లాపూర్ డివిజన్ శ్రేణులు సంబురాలు జరుపుకొన్నారు. సీనియర్ నేత దేవరింటి మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు.. మిఠాయిలు పంచారు. జూబ్లీ హిల్స్ విజయం సిటీ కాంగ్రెస్‌లో నూతనోత్సాహం నింపిందని మస్తాన్‌రెడ్డి అన్నారు. వచ్చే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రవీందర్ ముదిరాజ్, ఆదినారాయణ, సతీష్ రెడ్డి, శర్మ, ధర్మారావు, నాగులు, అనిల్, ఉపేందర్, వెంకయ్య పాల్గొన్నారు.


హైదర్‌నగర్ : గుడ్‌విల్ హోటల్ చౌరస్తాలో నిర్వహిస్తున్న సంబరాల్లో యువనేత రామకృష్ణాగౌడ్, నేతలు


అల్లాపూర్: వివేకానందనగర్ కూడలిలో సంబరాలు జరుపుకొంటున్న కాంగ్రెస్ కార్యకర్తలు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మదీనగూడ 11 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల సందర్భంగా మియాపూర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రగతి ఎన్‌క్లేవ్, ప్రశాంత్ నగర్, స్టాలిన్ నగర్, ఏఎస్ రాజు నగర్, డీకే ఎన్‌క్లేవ్, సాయిరామ్ నగర్‌లలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

విజనరీ అచీవర్స్ అవార్డులకు నామినేషన్ల స్వీకరణ

హైటెక్‌సిటీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): విజనరీ అచీవర్స్-2025 అవార్డులకు నామినేషన్లు స్వీకరిస్తున్నామని వీఏఏ సంస్థ డైరెక్టర్లు డాక్టర్ నీలిమ మేముల, మేడ సురేష్ తెలిపారు. మాదాపూర్ బాలందూర్‌లో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆరోగ్యం, సంక్షేమం, కళలు, సంస్కృతి, మీడియా, ప్రభుత్వ సేవ, విద్య, ఆవిష్కరణలలో ప్రతిభ కలిగిన వారి నుంచి 30 విభాగాలలో నామినేషన్లు స్వీకరిస్తున్నామన్నారు. అవార్డుల కార్యక్రమం వచ్చే నెలలో హైటెక్స్‌లో జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

రేపు క్షత్రియ వన భోజనాలు

హైటెక్‌సిటీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): అల్లూరి క్షత్రియ సంఘం హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 16న ఉదయం 10 గంటల నుంచి క్షత్రియ వనభోజన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు డి.రవి రాజు శుక్రవారం తెలిపారు. కొండాపూర్ బొటానికల్ గార్డెన్‌లో కార్యక్రమం ఉంటుందన్నారు. నగరంలో నివసిస్తున్న క్షత్రియులు పాల్గొనాలని ఆయన కోరారు.



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు



విభిన్న వేషధారణలతో స్పెషల్ కేర్ పాఠశాల విద్యార్థులు

ఘనంగా బాలల దినోత్సవం



వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



భవన్స్ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

గచ్చిబౌలి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ రాగం నాగేదర్‌యాదవ్ పాల్గొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణతో పాఠాలు బోధించారు. పాపిరెడ్డి కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. మదర్ సేవా సమితి చైర్మన్ కొండల్‌రెడ్డి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

భెల్ కాలనీలో..

భెల్‌కాలనీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బాలల దినోత్సవం సందర్భంగా బీహెచ్‌ఈఎల్, ఎంఐజీ, ఎల్‌ఐజీ, విద్యుత్‌నగర్ కాలనీల్లోని పాఠశాలల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. భెల్ కాలనీలోని స్పెషల్ కేర్, భారతీయ విద్యాభవన్, గీతాంజలి, సెయింట్ ఆన్స్ ప్రైమరీ, సెకండరీ, విద్యాభారతి, ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలల్లో నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి బాలల దినోత్సవం జరుపుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాలల్లో సందడి వాతావరణం నెలకొంది. భారతీయ విద్యాభవన్ పాఠశాలలో ఉపాధ్యాయులుసాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు. బాలల దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తూ దేశభక్తి గేయాలను ఆలపించారు.

ఎల్లమ్మబండలో..

హైదర్‌నగర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండ ఎన్టీఆర్‌నగర్‌లోని హోప్ ఆఫ్ హంగర్ సేవా సంస్థ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై చిన్నారులకు శుభాకాంక్షలు చెప్పారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శివరాజ్‌గౌడ్, పాండుగౌడ్, పోశెట్టి గౌడ్, సంతోష్ బిరాదర్, వెంకటేశ్వరరావు, రవికిరణ్, కృష్ణారావు, రమణారెడ్డి, మీరయ్య, మహేందర్, హేశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రహిల్స్‌లో..

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఇంద్రహిల్స్‌లోని స్నేహ మోడల్ స్కూల్‌లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మమతరాజ్‌తో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు పాల్గొని కేక్ కట్ చేసి చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



ఆల్విన్‌కాలనీ డివిజన్ గుడ్‌విల్ హోటల్ చౌరస్తాలో సంబరాల్లో పాల్గొన్న రామకృష్ణగౌడ్ తదితరులు

హైదర్‌నగర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్, వివేకానందనగర్ డివిజన్‌లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఆల్విన్‌కాలనీ గుడ్‌విల్ హోటల్ చౌరస్తాలో రామకృష్ణ గౌడ్, వివేకానందనగర్‌లో నాయినేని చంద్రకాంత్‌రావు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు.

నేడు వేంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష దీపోత్సవం

భెల్‌కాలనీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కార్తీక ఏకాదశి పర్వదినం సందర్భంగా బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం లక్ష దీపోత్సవం జరుగుతుందని దేవాలయ అర్చకుడు శ్రీకాంత్ తెలిపారు. ప్రతి ఏటా కార్తీకమాసంలో స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలతో పాటు విశేష దీపాలంకరణ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. శనివారం సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో లక్ష దీపారాధన, విశేష పూజలు జరుగుతాయన్నారు. కాలనీవాసులు, భక్తులు పాల్గొనాలని కోరారు.

భవనం పైనుంచి పడి కార్మికుడి మృతి

రాయదుర్గం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ పనులు చేస్తూ ప్రమాదశాత్తు ఇద్దరు కార్మికులు కిందపడిపోయిన ఘటనలో ఒకరు మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. గచ్చిబౌలి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలోని జెమ్ సర్వీస్ సెంటర్ వెనుక వైపు ఐదంస్తుల భవన నిర్మాణం జరుగుతోంది. కనీస సెట్‌బ్యాక్‌లు లేకుండా పనులు చేయిస్తున్న క్రమంలో చత్తీస్‌ఘడ్‌కు చెందిన చంద్రకుమార్(33), సోన్‌వానీ విక్కీ(23) శుక్రవారం 4వ అంతస్థులో పని చేస్తుండగా జారి కిందపడ్డారు. తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ చంద్రకుమార్ మృతిచెందగా, విక్కీకి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



జలమండలి అధికారులతో సమావేశమైన కార్పొరేటర్

అధికారులతో కార్పొరేటర్ సమావేశం

మియాపూర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పని చేయాలని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సూచించారు. మియాపూర్ డివిజన్‌లోని మయూరీనగర్ కాలనీలో శుక్రవారం జలమండలి డీజీఎం నారాయణ, మేనేజర్ సునీతతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంజనీరింగ్, జలమండలి అధికారులు సమన్వయంతో పని చేయాలని, అభివృద్ధి పనుల కోసం తవ్విన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

పేట్‌బషీరాబాద్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి సబ్ స్టేషన్‌లోని నూజివీడు, అపర్ణ ఫీడర్ల పరిధిలో చెట్ల తొలగింపు, నిర్వహణ పనుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీనివాస్‌నగర్ కాలనీ, వెంకటేశ్వరకాలనీ, విటాస్ విల్లాస్, దూలపల్లి రోడ్డు, నాగార్జున డ్రీమ్స్, నూజివీడు లైన్, గ్రీన్ కౌంటీ, అశ్విని కాలనీ, రాయల్ పార్కు, చెరువు కట్ట హనుమాన్ ఆలయం వైపు ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కరెంట్ సరఫరా ఉండదన్నారు. అపర్ణ ఫీడర్ పరిధిలోని దూలపల్లి ఎక్స్‌రోడ్డు, రాజధాని దాబా, అపర్ణ వెంచర్, మైసా లైన్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామన్నారు.

పేదల వైద్యానికి సీఎంఆర్‌ఎఫ్ భరోసా

నిజాంపేట, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ పేదల వైద్యానికి భరోసాగా నిలుస్తోందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. నిజాంపేట, చంద్రగిరినగర్ దేవేందర్‌నగర్, వల్లభాయ్ పటేల్‌నగర్, దూలపల్లి ప్రాంతాలకు చెందిన ఐదుగురికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్‌ఓసీలను శుక్రవారం బాచుపల్లి కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో కొలన్ రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, పద్మారావు, సంజీవరెడ్డి, గణేష్, శివ, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ

పేట్ బషీరాబాద్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడమే సంకల్ప ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఉందని బీజేపీ కొంపల్లి పురపాలక సంఘం అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్ అన్నారు. సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొంపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌ను ఆయన ప్రముఖ జర్నలిస్టు నవతతో కలిసి పంపిణీ చేశారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు శకుంతల, జన సురక్ష ఫౌండేషన్ సభ్యులు శ్రీకాంత్, ఉప్పరి మహెందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ


హోమం చేస్తున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

నిజాంపేట, నవం బరు 14 (ఆంధ్ర జ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దెబ్బతిన్న విగ్రహాన్ని ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం తొలగించి, వెంటనే నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా హోమాలు, ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేయించారు. కార్యక్రమంలో లీడర్ నర్సింహారెడ్డి, పద్మమ్మ, చందు, అశోక్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

పేట్‌బషీరాబాద్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల గ్రామంలో అద్దెకుంటున్న ఆటో డ్రైవర్ రాములు ఇంట్లో ఇటీవల షార్ట్ సర్క్యూట్ ఏర్పడి అగ్నిప్రమాదం జరిగి ఇంటోని వస్తువులన్నీ కాలిపోయాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరతసింహారెడ్డి బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షులు జీ.రాజు, అరవింద్, సతీష్, వెంకట్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

దుండిగల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మండల తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్‌ను తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాములు, జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, సభ్యులు తమ సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు బిశ్రీనివాస్, మల్లేష్, దాస్, భిక్షపతి, కృష్ణయాదవ్, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం


బాలల దినోత్సవం సందర్భంగా సుభాష్ చంద్రబోస్ వేషధారణలో ఆకట్టుకున్న ఓ చిన్నారి

కుత్బుల్లాపూర్/నిజాంపేట, నవంబరు 14 (ఆంధ్ర జ్యోతి): పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గంలోని పాఠశాలల్లో బాల, బాలికల కోసం ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, నృత్య, క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల కోసం సినిమా థియేటర్లలో ఉచితంగా ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. కాగా, చిల్డ్రన్స్ డే సందర్భంగా విద్యార్థులకు పలు స్వచ్ఛంద సంస్థలు నోట్‌బుక్స్, పండ్లు తదితరాలు పంపిణీ చేశారు.


సూరారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, బ్యాగులను పంపిణీ చేస్తున్న ఎస్సై రాజు, మేముసైతం మీకోసం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కట్టెబోయిన శివకుమార్ యాదవ్


జిన్నారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న ఆదర్శ మహిళా సంక్షేమ సంఘం వ్యవస్థాపకురాలు చలసాని భారతి


సూరారం నార్త్‌సిటీ స్కూల్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న కరస్పాండెంట్ వెంకటేశం, జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మున్నె రాజు, జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ నరసింహారావు, టీఆర్ఎస్ నాయకుడు గుబ్బల లక్ష్మీనారాయణ


అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలో నిర్వహించిన మానవహారం

మాదక ద్రవ్యాలను నిర్మూలిస్తాం

జీడిమెట్ల, నవంబర్14(ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా శుక్రవారం జగద్గిరిగుట్ట బస్టాప్‌లో అఖిలపక్ష పార్టీలు, బస్తీల నాయకులు, విద్యార్థుల ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్‌ఐ నవీన్‌రెడ్డి మాట్లాడుతూ, గంజాయి నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, రా ములు, ప్రవీన్; సాయిపంతులు, గణేష్ జనసేన అధ్యక్షుడు సతీష్, సాజిద్, చికిలే మధుబాబు, హైమావతి పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తా

● ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీలోని డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్ధిదారులు శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను పేట్‌బషీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో కలిసి సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఇళ్ల సముదాయంలోని ఖాళీ స్థలాల్లో మసీదు నిర్మాణానికి, శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని, వీధి దీపాల ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల సముదాయంలో మౌలిక వసతుల కల్పనతో పాటు ఆధ్యాత్మిక, ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల వరకు ఆర్టీసీ బస్సు వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణ, దార మహేష్, డబుల్ బెడ్రూమ్ వాసులు గోపి, దుర్గేష్, స్వర్ణ, రాజు, కృష్ణ, తదితరులున్నారు.


జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శుక్రవారం సాయంత్రం కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ - (కుత్బుల్లాపూర్-ఆంధ్రజ్యోతి)


గండిమైసమ్మ చౌరస్తాలో బొంగునూరి కిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవాలు

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

దుండిగల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నాయి. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ● కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ శ్రేణులు విజయోత్సవాన్ని జరుపుకున్నారు.భారీ ఎత్తున బాణసంచా పేల్చారు. ● గండిమైసమ్మ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకుడు బొంగునూరి కిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవాలు జరుపుకున్నారు. ● షాపూర్‌నగర్ చౌరస్తాలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్, కంటెస్ట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్‌గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి సంబురాలు జరుపుకున్నారు.


సంబురాల్లో కొలన్ హన్మంత్‌రెడ్డి తదితరులు

అందెశ్రీ విగ్రహాన్ని రవీంద్రభారతిలో ఏర్పాటు చేయాలి

● దళిత సంఘాల ప్రతినిధులు


అందెశ్రీకి నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

షాపూర్‌నగర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రజాకవి డాక్టర్ అందెశ్రీ విగ్రహాన్ని రవీంద్రభారతిలో ఏర్పాటు చేయాలని దళిత సంఘాల ప్రతినిధులు కోరారు. సూరారంలోని అంబేడ్కర్, బాబూజగ్జీవన్‌రాం భవన్‌లో దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం సంతాప సభ ఏర్పాటు చేసి ప్రజాకవికి ఘనంగా నివాళులర్పించారు. వేదిక ప్రధాన కార్యదర్శి హనుమకొండ పేమ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మాట్లాడుతూ, ప్రకృతి కోసం, ప్రజల కోసం పాటలు రాసిన అందెశ్రీ జనం హృదయాల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారన్నారు. కార్యక్రమంలో రాష్ట్రీయ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బూదాల అమర్‌బాబు, కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు గూడ ఐలయ్య, డాక్టర్ అవిజే జేమ్స్, ప్రేమ్‌కుమార్, ఆర్. సిద్ధయ్య, బి.విజయభాస్కరావు, బూరుగు రవి, మేకల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.